# తిరగబడ్డ తెలుగు గెడ్డ

## (నాటకం)

సి.యస్.రావు

నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రచురణ


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

రాష్ట్ర సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక మండలి

# తిరగబడ్డ తెలుగు గెడ్డ

## (నాటకం)


రచన :

**సి.యస్.రావు**



**నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రచురణ**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**రాష్ట్ర సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక మండలి**

# తిరగబడ్డ తెలుగు గెడ్డ

**(నాటకం)**

రచన :

**సి.యస్.రావు**

ప్రకాశకులు :

**సాంస్కృతికశాఖ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

హైదరాబాద్.

ముద్రణ : 2012

ప్రతులు : 5000

ముద్రణ :
శ్రీ విజయదుర్గా ప్రింటర్స్,
హైదరాబాదు



# కవి పరిచయం

## సి.యస్.రావు, ఎమ్.ఎ.బి.యిడి.

| | |
|---|---|
| పూర్తిపేరు | : **చింతపెంట సత్యనారాయణ రావు** |
| పుట్టిన తేది | : 20-12-1935 |
| అమ్మ, నాన్న | : సత్యవతి, రామారావు |
| ఇల్లాలు | : సూర్యమణి |
| పుట్టిన ఊరు | : ద్రాక్షారామం (తూర్పుగోదావరి జిల్లా) |
| పెరిగిన ఊరు | : మాధవనాయుడు పాలెం (తూర్పుగోదావరి జిల్లా) |
| వృత్తి | : రెైటైర్డ్ లెక్చరర్ - ప్రస్తుతం కరస్పాండెంట్, గీతాంజలి హైస్కూల్, అశోక్ నగర్, హైదరాబాద్. |
| వ్యాపకం | : చదవడం, చూడడం, వినడం, తక్కువ రాయడం |
| రచనలు | : 80 కథలు, 18 నవలలు, 25 నాటికలు, 25 నాటకాలు, 15 టి.వి. సీరియల్స్, దాదాపు 10 సినిమాలు, మరికొన్ని వ్యాసాలు. |
| పురస్కారాలు బహుమతులు | : ఆంధ్రజ్యోతి నవలా ప్రియదర్శిని పోటీలో ఉత్తమ నవల - 'ప్రశ్న' కథకు చక్రపాణి అవార్డు - 'అమ్మ కావాలి' నవలకు చక్రపాణి అవార్డు - 'ప్రాణం ఖరీదు' సినిమాకు కళాసాగర్ అవార్డు - 'ఊరుమ్మడి బ్రతుకులు' సినిమాకు బెస్ట్ రీజనల్ ఫిల్మ్ అవార్డు-ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి అవార్డు 'ఊరుమ్మడి బ్రతుకులు' కు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఉత్తమ నాటక అవార్డు - పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ నాటక రచయిత బహుమతి- 'మళ్ళీ ఎప్పుడొస్తారు?' నాటికకి ఉత్తమ రచనగా నంది అవార్డు - 'డామిట్ కథ అడ్డం తిరిగింది' టివి సీరియల్‌కు ఉత్తమ కథగా నంది అవార్డు - ఆంధ్రప్రదేశ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుండి నాటక రచయితగా కందుకూరి వీరేశలింగం స్మారక పురస్కారం - నిజామాబాద్ శ్రీ నటరాజ కళానిలయం వారి నుండి భమిడిపాటి రాధాకృష్ణ స్మారక పురస్కారం - 'విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు' టీ.వి. సీరియల్‌కు ఉత్తమ సంభాషణా రచయితగా ఆంధ్రప్రదేశ్ నంది అవార్డు - గురజాడ విశిష్ట సాహితీ పురస్కారం (నాటకం) - రంగస్థల నటుడు - మచ్చుకు నాలుగైదు సినిమాలలో నటుడు - 22వ ఏట నుండి 27వ సంవత్సరము దాకా తన ఊరికి సర్పంచి - ఇంకా ఎన్నో...... |

# తిరగబడ్డ తెలుగు గెడ్డ

## లఘు నాటకం

రచన – శ్రీ.సి.యస్.రావు

నాటకాలకు ముందుమాట అవసరం లేదని, చివరిమాటే ముఖ్యమని నమ్మే వ్యక్తిని నేను. నాటకం ప్రదర్శన అయిన తరువాత చూసిన ప్రేక్షకులు, నాటక ప్రియులు, విమర్శకులు ఆ నాటక ప్రదర్శన గురించి ఏవైనా సూచనలిస్తే వాటిని నాటకాన్ని అచ్చు వేసేటప్పుడు ముందు మాటగా రాసుకోవడం ఒక పద్ధతి. ఈ నాటకం నేను రాసాను. కాని ప్రదర్శన నేను చూడలేదు. ప్రదర్శన చూసిన వ్యక్తుల్లో నా మిత్రుడు, నటుడు, దర్శకుడు, మంచి విమర్శకుడు అన్నిటినీ మించి ఉత్తమ సాహితీవేత్త అయిన పతివాడ సూర్యనారాయణ. ఆయన ఈ నాటకం రాజమండ్రిలో ఆనం కళాకేంద్రం వేదికమీద ఉభయ గోదావరి కళావాణి సంస్థవారు స్వర్గీయ ప్రసాదమూర్తి దర్శకత్వంలో ప్రదర్శించినపుడు ఆసాంతం చూశారు. అందుకు ఆయన అభిప్రాయాన్ని ఈ నాటకం అచ్చవుతున్న సందర్భంలో ముందుమాటగా వినియోగించుకుంటూ రాసిమ్మన్నాను.

అసలు ఈ నాటకం ఎందుకు రాశానో, ఏ సందర్భంలో రాశానో చెప్పడం ముఖ్యం.

1857 వ సంవత్సరంలో మంగళపాండే నాయకత్వంలో కంపెనీ అధికారంపై తిరగబడిన చర్యను “సిపాయిల తిరుగుబాటు” అంటారు. ఆసిపాయిల తిరుగుబాటునే ప్రపంచంలోని కొందరు మేధావులు ప్రథమ స్వాతంత్ర్య పోరాటమని కూడా అన్నారు. ఆవిధంగా 1857 నుండి 2007కి 150 సంవత్సరాలైన సందర్భంగా ప్రథమ స్వాతంత్ర్య పోరాట

విజయోత్సవంగా జరపాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ ఆలోచన ప్రభుత్వానికి రావటం అప్పుడు కాబినెట్‌లో ఉన్న అమాత్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్‌గారి సూచనే.

ఆ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ సంచాలకులు డా॥ రాళ్ళబండి కవితా ప్రసాద్ గారు రచయితలను ఆహ్వానించి ప్రథమ స్వాతంత్ర్య పోరాట ఉద్యమం గురించి ప్రదర్శనకు యోగ్యమైన నాటకం రాయమని కోరారు. ఆ సందర్భంగా 'తిరగబడ్డ తెలుగుగెడ్డ" అనే నాటకం రచించాను. సాంస్కృతిక శాఖ సౌజన్యంతోనే ఈ నాటకాన్ని ఉభయగోదావరి కళావాణి సంస్థ ప్రసాదమూర్తి దర్శకత్వంలో ఆనం కళాకేంద్రం రాజమండ్రిలో ప్రదర్శించారు. పురప్రముఖులందరూ తిలకించి ఆనందించారని విన్నాను.

ఈ నాటకంలో ప్రత్యేకత సిపాయిల తిరుగుబాటు కంటే ముందే తెల్లదొరల మీద తిరగబడిన తెలుగు వీరుల చరిత్రను, త్యాగాలను, దేశభక్తిని మనం చూడచ్చు. ఆ నాటకాన్ని ఇప్పుడు ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ అచ్చు వేయించడానికి సంకల్పించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖకు, పెద్దలకు నా అభినందనలు.

# తిరగబడ్డ తెలుగు గెడ్డ

–సి. యస్. రావు

(తెరలేచేసరికి వెనక కర్టెన్‌కి స్వతంత్ర భారతానికి షష్టిపూర్తి అని నూటయాభైయ్యవ ప్రథమ స్వాతంత్ర పోరాట ఉత్సవాలు అని బ్యానర్ కనపడుతూ ఉంటుంది. ఒక తలనెరిసిన స్వాతంత్ర్య సమరయోధుడు స్టేజి మీదకు వచ్చి ప్రేక్షకులకు నమస్కరిస్తాడు.)

స్వా॥ స : బొలో భారత్ మాతాకీ

జనం : జై...

స్వా॥ స : బొలో స్వతంత్ర భారత్ కీ

జనం : జై...

స్వా॥ స : బొలో ప్రథమ స్వాతంత్ర్య అమరవీరులకు

జనం : జై...

స్వా॥ స : ఈ నినాదాలు వింటూ ఉంటే నా తనువు పులకరించిపోతుంది. ఈ రోజు అరవయ్యవ స్వాతంత్ర దినోత్సవం. భారత దేశానికి స్వాతంత్ర్యము వచ్చి అరవై సంవత్సరాలు నిండాయి. అంటే భారత ప్రజలు బానిసత్వము నుంచి బయటపడి గత అరవైయేళ్ళుగా స్వతంత్ర భారత పౌరులుగా తలయెత్తుకుని బతుకు

తున్నారు. తాముపుట్టిన మట్టిపై నిలబడి స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నానరు. తమ జన్మభూమిని చూసి ఎంతో గర్వపడుతున్నారు. కాని ఈ నాడు మనందరం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వెనుక, గత అరవైయేళ్ళుగా గగన తలంలో ఎగురుతున్న మన జాతీయ పతాకం వెనుక ఎన్నో కష్టాలున్నాయి, ఎన్నో కన్నీళ్ళున్నాయి, ఎంతో రక్తపాతం ఉంది. చరిత్రపుటలకెక్కని ఎన్నో వాస్తవాలు ఉన్నాయి. ఆ చరిత్రను, వాస్తవాలను ఈ తరానికి తెలియజెప్పటం కోసమే ఈ సమావేశం.

జనం : (చప్పట్లు కొడతారు)

స్వా॥ స : బోలో స్వతంత్ర భారత్ కీ

జనం : జై...

స్వా॥ స : మహాత్మాగాంధీకి

జనం : జై...

స్వా॥ స : జవహర్‌లాల్ నెహ్రూకు

జనం : జై...

స్వా॥ స : సర్దార్ వల్లభాయ్‌పటేల్‌కు

జనం : జై...

స్వా॥ స : సుభాష్ చంద్రబోస్‌కు

జనం : జై...

స్వా॥ స : ఈ నినాదాలు మనందరికి తెలుసు. మహాత్మునికంటె ముందు కూడా భారతజాతి తిరగబడింది. గర్జించింది. పోరాడింది. ఆ పోరాటాల్లో 1857 మే 10వ తేదీన ప్రథమ స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమయ్యిందని చరిత్రపుటల్లో ఉంది కానీ ఆనాటి కుంపినీవారు, ఆనాటి చరిత్రకారులు ఆ పోరాటాన్ని "సిపాయి పితూరీ" అన్నారు. "సిపాయీల తిరుగుబాటు" అన్నారు. ప్రథమ స్వాతంత్ర్య పోరాటమని వారు అనలేదు. వారి చరిత్రలో రాయలేదు. అది సిపాయిల తిరుగుబాటు కాదు, ప్రథమ స్వాతంత్ర్య పోరాటమని నామకరణం చేసింది ప్రముఖ తత్త్వవేత్త, ఆర్థిక శాస్త్రవేత్త కార్ల్‌మార్క్స్.

జనం : (చప్పట్లు కొట్టారు)

స్వా॥ స : కానీ ఈ తరం తెలుసుకోవాల్సిన మరోనగ్న సత్యం ఉంది. ఏ చెట్టూ పుట్టకతోనే చెట్టుగా పుట్టదు. గింజ మొలకెత్తుతుంది. మొలక మొక్కవుతుంది, మొక్క చెట్టవుతుంది. చెట్టు మహావృక్షమవుతుంది. ఇది ప్రకృతిసహజం. అలాగే విప్లవవాస్తవాలు కూడానూ. 1857 మే 10వ తారీకు కంటే ముందే 1857 మార్చి 29వ తేదీన మంగళ్ పాండే అనే 26యేళ్ళ యువకుడు, కుంపినీ ఆర్మీ జవానుపై మొదట తిరగబడ్డాడు. తెల్లదొరలను

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1727](http://kinige.com/kbook.php?id=1727)**

* * *

**Read other books by C. S. Rao @**

**[http://kinige.com/kbrowse.php?via=author&name=C.+S.+Rao&id=640](http://kinige.com/kbrowse.php?via=author&name=C.+S.+Rao&id=640)**